# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

Jogulamba Gadwal Dist., Telangana State

## Mana Uru Mana Charitra

MY VILLAGE: Maddur MANDAL: Manopad DISTRICT: Jogulamba Gadwal

STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

SUBMITTED BY:

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | Uma maheswari | 20033089445015 | B.Sc (BZC) |

SUPERVISOR : K. Lakshminarayana

P. Jiva Jayaraja Guru : PJJ

(College Coordinator)

Principal

PRINCIPAL
GOVT. DEGREE COLLEGE,
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

## భౌగోళిక - నైసర్గిక స్వరూపం :-

తెలంగాణ రాష్ట్రం . జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలానికి చెందిన మద్దూర గ్రామం మా గ్రామంలో జనాభ మొత్తం 2342 మంది వీరిలో అక్షరాస్యుల మొత్తం 1112 వీరిలో ఆడవారు అక్షరాస్యుల 883 మంది మగవారు 229 మంది గ్రామంలో మొత్తం పని చేసే వారు 54.1% మంది పని చేస్తారు. చిన్న పిల్లలు [0-6] సంవత్సరాల పిల్లలు 307 మంది ఆడపిల్లలు 129 మంది మగ పిల్లలు -178 మంది మా గ్రామంలో ఓటు వేసే వారు 1535 మంది ఓటు వేస్తారు.

మా గ్రామంలో 2 వాగులు వున్నాయి పెద్ద తూర్పు వాగు పడమరన సుద్ద వాగు దక్షిణం వైపు తుంగభద్ర నది వున్నవి 3 బావులు వున్నవి. గ్రామంలో 3500 ఎకరాలు వున్నవి ఎర్రనేలలు, నల్ల నేలలు, ఇసుక నేలలు, నవుడు నేలలు, దుబ్బనేలలు వున్నవి 1500 ఎకరాలకు తుంగభద్ర నీరు పారించుకొని పంటలు పండిస్తారు. మా గ్రామంలో కురువ, కుమ్మరి, మాదిగా మంగలి, వడ్డె, కమ్మరి, బోయ, రెడ్డి, ముస్లిం, పూజారి, కొండోల్లు, కత్తెర వారు, నేసేవారు, వడ్లోలు, బాపనివారు కులాల వారు నివసిస్తున్నారు మద్దూరిలో వచ్చేవు దిక్కులేని ఒక కోట వుంది అప్పటి కాలంలో కాకతీయులు పరిపాలించే వారు కాకతీయులలో మహేంద్రుడు అనే రాజు పరిపాలించే వాడు అతని పేరు మీదుగానే మద్దూరు అనే పేరు మా గ్రామానికి వచ్చింది.

గ్రామంలో కులల వారు వారి కులాల వృత్తులు వారు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు.

# చారిత్రక అంశాలు :-

మా గ్రామాన్ని ఇప్పుడు కాకతీయులలో మహాదేవుడు పరిపాలించేవాడు అతని పేరు మీదుగానే మద్దూరు అనే పేరు వచ్చింది.

ఊరికి పశ్చిమ దిక్కున కోట వుండి ఇప్పుడు ఆ కోటలోనే గ్రామము ప్రజలు నివసించేవారు . పశ్చిమ దిక్కునే శివాలయం . వీరభద్ర ఆలయం, చెన్నకేశవ ఆలయం, సామప్ప ఆలయం వున్నది. శివాలయాన్ని కాకతీయులు వుండగానే కట్టించారు శివాలయానికి ప్రతి సోమవారము, మరియు కార్తీక మాసంలో పూజలు చేస్తారు. వీరభద్ర ఆలయం గద్వాలలోని రాజులు నిర్మించారు ఈ వీరభద్ర ఆలయం కొన్ని 100 ల సంవత్సరాల నుండి కొలువైనది దీనిని గద్వాలలో నివసించే రాజులు నిర్మించారు ఆలయ ఆవరణలో 5 బావులు బావులు వుండేవి ఇక్కడ ప్రస్తుతం 2 బావులు మాత్రమే వున్నవి. గద్వాల రాజులు ఎక్కడికైన యుద్ధానికి వెళ్లేటప్పుడు ఈ క్షేత్రానికి వచ్చి జలాన్ని తీసుకొని స్వామి వారికి అభిషేకం చేయించుకొని ఆ జలాన్ని తీసుకొని వారు వాడే ఆయుధాలపై చల్లేవారట ఆ తరువాతనే యుద్ధానికి వెళ్లేవారట అలా గద్వాల రాజులకు మద్దూరులో కొలువైన వీరభద్ర స్వామి వారిపై భక్తి వుండేదట అందుకని ఈ దేవాలయానికి గద్వాల రాజులు ఆధిపత్యం తీసుకునే-వారట.

వీరభద్రుడు స్వామివారి చేతులలో వున్న కత్తిని తీసుకొని వెళ్లి పూజ చేసుకొనే వారు. ప్రస్తుతం ఆలయ ఆవరణంలో 2 బావులు వున్నవి

కాకతీయుల రాజులలో సోమప్ప, సిద్ధప్ప అనే ఇద్దరూ అన్నదమ్ములు ఉన్నారు. వారిలో సోమప్ప అనే అతను సోమప్ప ఆలయం కట్టించారు ఆలయం గోడల మీద రుద్రమ దేవి కూడ శిల్పాలను చెక్కించారు.

చెన్నకేశవ ఆలయం ఇతను ఒక నేసే కులానికి చెందిన వారు ఇతను కాశీ వెళ్లి వస్తువుండగా ఇక్కడ అతనుకు తినడానికి, తిండిక, తాగడానికి నీరు లేవు ఆ సమయంలో అతనకు ఆకలి, నీరు దప్పిక వేసి అతను అలాగే జీవ సమాధి అయినాడు అప్పటి నుండి అతనిని కాశీ చెన్నమల్లప్ప అని పిలుస్తారు. అమనకు అతని పేరు మీదుగానే ఆలయం కట్టించారు. అప్పటి నుండి కాశీ చెన్నమల్లప్ప అని అతనికి ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరిన లేదా జనవరి మొదటు వారంలో ఉత్సవం జరుపుతారు. అలా ప్రతి సంవత్సరానికి ఒక సారి కాశీ చెన్నమల్లప్ప జాతరను జరుపుకుంటారు.

అప్పటి కాలంలో గ్రామ ప్రజల విధానం వ్యవసాయం చేసుకొని పని చేసుకొని జీవించేవారు కాకతీయులు పరిపాలించేటప్పుడు వారు చెప్పినట్టు విని వారి కింద బానిసలా పని చేసే వారు. ఇప్పుడు వారికి నచ్చినట్టు పనిని చేసుకొని వారు జీవిస్తున్నారు.

మా గ్రామంలో ఉన్నతస్థాయిల వారు చాలా మంది వున్నారు. కానీ ఉద్యోగం చేసే వారు 2% మాత్రమే వున్నారు.

చదువుకొని వ్యవసాయం చేసే వారు చాలా మంది వున్నారు. ఉద్యోగం లేని వారు చాలా మంది వున్నారు.

## తెలంగాణా ఉద్యమం - పునర్నిర్మాణం :-

తెలంగాణ రాకముందు మా గ్రామ ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారు వ్యవసాయం చేసే రైతులకు కరెంటు సరిగ్గ వుండేది కాదు. ఎలాంటి పథకాలు సరిగ్గ అందేవి కాదు రైతులకు నష్టపరిహారం వచ్చేది కాదు. ఉద్యోగ అవకాశాలు వుండేవి కాదు. పంటలు పండిన తరువాత అమ్మడానికి వెళ్లితే సరియైన గిట్టుబాటు వుండేది కాదు.

తెలంగాణ వచ్చిన తరువాత గ్రామ ప్రజలకు ఇప్పుడు 24 గంటలు కరెంటు ఇలా కరెంటు వున్నందుకు రైతులకు చాలా మంచిగా వుంది తెలంగాణకు వచ్చే పథకాలు అన్ని తెలంగాణకు వస్తున్నాయి. ఉద్యోగాలు కూడ చాలా వస్తున్నాయి. రైతులకు నష్టపరిహారం కూడా వస్తుంది రోడ్లు కూడా వేస్తారు. తెలంగాణను సంబంధించిన పథకాలు తెలంగాణ ప్రజలకే వస్తున్నాయి.

# ఆర్థిక అంశాలు :-

మా గ్రామంలో పండించే పంటలు, జొన్నలు, కొర్రలు, వరి, కందులు, మిరప, పత్తి, ఆముదాలు, పచ్చి శనగలు, వేరు శనగలు ఇవి పంటలు పండించేవారు.

మా గ్రామంలో కమ్మరి, కురువ, మాదిగవారు, మంగలి, వడ్డె కమ్మరి, బోయ, రెడ్డి, ముస్లిం, కోంటోళ్లు, కత్తెర వారు, పూజారి, తెలగ కమ్మరి, పద్మాలు, నేసే, బావని వారు వున్నారు ఇప్పుడు కూడ వారు వారి వృత్తులను కొనసాగిస్తున్నారు.

విద్యుత్ సౌకర్యం లేని కాలంలో పంట పొలాలకు. ఇంజనులు, మెట్ట భూములను వేసి నీరు పారించి పంటలు పండిస్తున్నారు ఇలా చేసిన అప్పటి కాలంలో పంటలు బాగ పండేవి బాగ పండించే వారు. అప్పటి కాలంలో పాడి పంటలు, గొర్రెలు, బర్రెలు ఆవులు, కోళ్ళ. ప్రతి ఇంటి వారు పెంచుకునే వారు ప్రతి ఇంటిలో పాలు, పెరుగు వంటివి వుండేవి ఇప్పుడు అవి వరుసగ తగ్గిపోయినాయి. పశువులను పెంచుకునే వారు చాలా తక్కువగా వున్నారు.

పొలాలకు విద్యుత్ లేనప్పుడు దీపాలను వెలిగించుకొని చదువుకునే వారు విద్యుత్ లేనప్పుడు కొన్ని అక్షరాలు కనిపించేవి కాదు. అక్షరాలను సరిగ్గా రాయడానికి వచ్చేది కాదు చదవటానికి వచ్చేది కా అందువల్ల తల్లిదండ్రులు కూడా చదువించటానికి ఇష్టపడే వారు కాదు. అలా చాలా మంది చదువుకోలేకపోయారు

, విద్యుత్ వచ్చాక చదవడానికి రాయడానికి అక్షరాలు బాగా కనిపించేది అప్పుడు తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించడా-నికి ఇష్టపడేవారు ఇప్పుడు పొలాలకు విద్యుత్ వున్నందువల్ల చాలా మంచిగా వుంది.

అప్పటిలో విద్యుత్ లేనప్పుడు వీధి చివరన 2 మొద్దులను పెట్టుకొని వాటిపై దీపాలను వెలిగించుకొని ఇంటి పనులు. వీధుల-ల్లో నడిచేవారు ఇప్పుడు విద్యుత్ వచ్చినందుకు చదువుకునే వారికి, ఇంటిపనులు చేసే వారికి పొలంలో పని చేసే వారికి చాలా సహాయ పడుతున్నది.

మా గ్రామంలో బట్టల కొట్టు, సినిమా హాలు వున్నాయి. వీరు ఈ వ్యాపారాలు చేసుకొని జీవిస్తున్నారు. మరి కొందరు మిర్చి వ్యాపారం, పత్తి వ్యాపారం, కిరాణం

వ్యాపారం మాంసాలా వ్యాపారం, జొన్నల వ్యాపారం చేసుకొని జీవిస్తున్నారు.

గ్రామంలోని ప్రజలందరూ అన్నదమ్ములుగా, అక్క చెల్లెలుగా, అన్న చెల్లెలుగా కలిసి మెలసి పని చేసుకుంటారు.

మా ఊరిలో సంవత్సరానికి ఒక సారి కాంశి చెన్నమల్లప్ప జాతర జరుగుతుంది. మరియు 5 సంవత్సరాలకి ఒక సారి మారెమ్మ అమ్మవారి దేవర జరుగుతుంది అప్పుడు ఆట పాటలు, నాట్యాలు, వంటల పోటీలు జరుగుతుంది.

గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు కుంటలు, మురుగు కాలువలు లేవి ఏవి వుండేవి కాదు. ఇప్పుడు మురుగు కాలువలు. కుంటలు ఏర్పాటు చేశారు.

అప్పుడు జీవన ఉపాధి సరిగ్గ లేదు అందరూ కూలీలకు వ్యాపారాలకు వేరే పట్నాలకు వెళ్లి పని చేసుకొని జీవనం సాగించే వారు కుల వృత్తులు. ఉద్యోగాలు చేసుకొని ఇప్పుడు జీవనం సాగిస్తున్నారు.

# సామాజిక అంశాలు

గ్రామంలో చిన్న కులాలు వారు మతాల వారు అందరు అన్నదమ్ములుగా, అక్కచెల్లెలుగా అత్తమామలుగా, అన్నవదినలుగా పిలుచుకుంటూ ఎలాంటి గొడవలు లేకుండ నివసిస్తారు.

ఇప్పుడు కూడ అలాగనే పిలుచుకుంటూ అలాగే మాట్లాడుతూ కలిసి మెలిసి పనులు చేసుకుంటారు అందూ కలిసి మెలిసి వుంటారు.

# సాంస్కృతిక అంశాలు :-

గ్రామంలో పండుగలు ఉత్సవాలు వున్నప్పుడు ఆ పోటిలో ఆటలు స్పోర్ట్సు జరుపుతున్నారు

పండుగలు ఉత్సవాలు. వున్నప్పుడు ఊరి ప్రజలందరూ కలిసి ఉత్సవాలకు పండగలకు కావాలిసిన డబ్బులు వేసుకొని ఉత్సవాలను మంచిగా కలిసి పండగలు ఉత్సవాలు సంతోషంగా జరుపుకుంటారు.

3 లేదా 5 సంవత్సరాలకి ఒకసారి చేస్తారు.